


'అయ్యా!....." లోకంలోని దీనత్వమంతా, బొమ్మగట్టిన గొంతుకతో ఆకలిగొన్న చూపులతో, అంతులేని ఆశతో, ఎడమ చంకలో మూడేండ్ల నంటిదాని బరువు మోస్తూ, కుడి భుజానికి నల్లగా మాసిన మూట ఏలాడ్తాంటే, ఖాళీగున్న కుడి చెయ్యి సాపి, వారం రోజులు జరిగే రాములోరి తీర్థంలో, నల్లటి వాన జాబు పందిరి కింది మిఠాయి దుకానంల సైనలడిగింది లచ్చువ్వ.

మిఠాయి కోసం ఎగబడె గుంపుతో కిటకిటలాడ్తున్న ఆ దుకాణందారుకు లచ్చువ్వ మాటలినబడలేదు. మళ్ళీ రెట్టించిన ఆశతో ఆకలి చూపుల్తో, గట్టిగా "అయ్యా ఏ బాంచెన్ కాల్మొక్త!"ని చేతిని దగ్గరకు ముడిచి, నుదుట గొట్టుకొని మళ్ళీ సాపింది.

ఆ దుకాణదారు కోపంగా చూస్తూ, ఓ మిఠాయి ముక్క లచ్చవ్వ చేతిలిసిరేసిండు. ఆ ముక్కను సంకలున్న సంటిది నర్రునందుకొంది. లచ్చవ్వ గూడ రవ్వంత చుంచుకొని, నోట్లేసుకొని, ముందుకు నడిచింది.

సంటిదాని చేతిలోని మిఠాయి కోసం ఈగలు గుంపులు గుంపులుగా పోటీ వస్తాన్నై, ఈ దేశంలో పేదోన్ని దోచడానికెగబడే సంపన్న వర్గాల్లా.

లచ్చవ్వ మల్లో కొట్టుకాడి కెళ్ళి చెయ్యి జాపింది. అంతే... ఆ దుకాణపోడు బండ బూతులు తిడ్తూ ఎల్లమన్నడు. నాల్గె నాల్గె గులుక్కుంటూ వక్క పావుకెల్లింది లచ్చవ్వ.

ఆ పాపాయన వది పైసల బిల్ల లచ్చవ్వ చేతిల ఇసిరిండు. లచ్చవ్వ రొండు చేతుల మొక్కి వక్క టేలకు బోయింది.

ఇట్ల ఆ దినమంత ఒకడు తిడ్తూ, ఒకడు బెదిరిస్తూ, ఒకడు గెదుంతూ, ఒకడు కొట్టకొట్టొత్తాంటె అడుక్కుంది లచ్చవ్వ.

కొంగుల చిల్లరంత దీసి, చేతుల బట్టుకొని, ఓ చెట్టు కింద గూకోని లెక్కబెట్టింది. ఆ దినమంత గల్సి వదింబావుల్దన్క చిల్లరొచ్చింది లచ్చవ్వకు.

ఇంతలక్కడికొచ్చిన కాలుబోయిన కనుకడు "లస్మక్కా! ఇయ్యాల తీర్థం లెంతొచ్చిందె"

"వదిం బావులొచ్చినైర"

"నాకు ఇరువైరొండ్రూపాలొచ్చినై. గారడి కొంరెల్లికి, కోతులాడిపిత్తె డెబ్బైదన్కొచ్చినయట. తల్కాయ భూమిల పాతుకున్నోన్కి, కంప మీద బన్నోన్కిగ్గూడ బాగనె పైసలొచ్చినై". ఎవడో పీల్చి వడేసిన బీడి ముక్కను నోట్లె బెట్టుకొని కాల్చుకుంటన్నడు కనుకడు.

చిల్లరంత మల్ల కొంగుల గట్టుకుంట" నా కెవ్వడెత్త్రా! కన్నొంకర, కాళొంకర, ఏదో సంకల సంటిదున్నది గన్క ఇయ్యిన్ని దొర్కినై... నేను కండ్ల బడ్తె జాలు... ఆళ్ళ కండ్లల్ల మన్ను బడ కొరకొర జూత్తాండ్రు... కొట్ట కొట్టొంత్తాండ్రు. ఏసినయ్యా, ఈ పొల్లం జూసో, మా గతి జూసో ఏసిండ్రు" కడుపంత కలిగాంగన్నది లచ్చవ్వ.

"ఇగ నువ్వెన్నన్న జెప్పు లస్మక్క! ఎసే పుణ్యాత్ముడు ఎయ్యకూకుంటడా!" అనుకుంట పొయ్యిండు కనుకడు.

పొద్దుందన్క తీర్థంల తిరిగి తిరిగి, బువ్వ గూడ నక్కగ దినలె లచ్చక్క. సంటిదంటె మిఠాయొ గిఠాయొ ఎవ్వడేదిత్తె అది గంకింది.

కడుపుల, ఆకలనిపిత్తె, సంకకేలాడ్తున్న ముల్లె నుంచి ఓ పాత గుండు గిన్నె దీసి, మల్ల ముల్లెను సంకకేసుకొని, సంటిదాన్నెత్తుకొని, బువ్వడుకుందామని, చీకటైతాంటె తీర్థం వక్కొల్లెకు బోయింది లచ్చవ్వ.

* * * * *

"సంద కాలం తల్లీ! గింత బువ్వంటెయ్యమ్మా"

"ఇంక గాలె, పోయ్‌రా పో" ఇంట్ల నుంచొచ్చిన మాటిని నరనర పక్కింటికి గదిలింది లచ్చవ్వ.

సుట్టు వరాడి గోడ. బైట పటాకులు కొంచెం దెర్సునై. లోపల కరెంటెల్గుతాంది. పెద్దదె ఇల్లు. వరాడి లోపల వరండాలో, దూలానికి గట్టిన్న ఉయ్యాలను, ఒక పిల్ల గూకుంటె, ఇంకో పిలగాడు బలంగ ఊపుతాండు. మెల్లంగ లోపలి కొచ్చింది లచ్చవ్వ. ఆ ఉయ్యాల జాడంగనె, లచ్చవ్వ సంకలోని సంటిది, కిందికి దిగి, ఉయ్యాల కాడికి నర్రున బోయి, కంటి మీద రెప్పెయ్యకుంట జూత్తాంది.




"నీవు ఎప్పుడైనా విమానం ఎక్కావా?" అడిగాడు బుచ్చిబాబు సుబ్బారావుని.

"ఎక్కాను."

"ఎప్పుడు?"

"వెంకటగిరి పొలాల్లో పడి ఉన్నప్పుడు."

"ఆఁ!"

సిహెచ్. వేణు [జయంపు]

లచ్చవ్వ సంటి దాని రెక్కబట్టి గుంజి, "సందకలంతల్లీ!. గింతబువ్వేయ్యవ్వా!" ని దీర్ఘం దీత్తాంటె, మల్లజెల్లపిల్లలెక్క జారి, సంటిది ఉయ్యాల దగ్గరికి బోయింది.

మల్ల, లచ్చవ్వ సంటిదాన్ని గుంజి పట్టుకొని "అవ్వా! గింతబువ్వేయ్యవ్వా" అంటాంటే, సంటిది కాళ్ళను భూమికి గొట్టుకుంట, లచ్చవ్వ చెయ్యి గొరికి, ఉరికి, ఉయ్యాల దగ్గర నిలబడి మిట్టమిట్ట జూత్తాంది. కోపమొచ్చిన లచ్చవ్వ, సంటిదాని ఎంటికలు బట్టి గుంజింది. ఐనా సంటిది ఏడ్సుకుంటబోయి, మల్లాడ నిలబడ బోతాంటె, ఇంట్ల నుంచి, నడీడున్నామె కుడిచేతుల బువ్వదెచ్చి, గుండుగిన్నెలేసుకుంట-

"ఏందె పోరి... ఎక్కువ లేదు తక్కువ లేదా? మీదనె వడ్తట్టున్నొ" అన్నది.

"లేదు బాంచెన్... సంటిది దూరంగా నిలబడి సూత్తాంది"

"ఇగమాగసరె...పో...."

దొర్సానవ్వ బుసగొట్టుకుంట ఇంట్లకు బోయింది.

ఉయ్యాల ఎటుబోతె అటు తలకాయ దిప్పుతున్న సంటిదాన్ని సంకలేసుకోబోయింది లచ్చవ్వ సంటిది దొర్కకుండ, భూమ్మీదబడి రానని ఏడ్సుకుంట బొర్రబట్టింది. లచ్చవ్వ. సంటిదాని చెవులు బట్టి పటాకు లావలకు గొర్ర గొర్ర గుంజుకపోయింది.



"నీ జబ్బు చెబితే చాలదయ్యా? ముందు నీ ఆస్తి వివరాలు చెప్పాలి."

"ఎందుకు డాక్టర్?"

"ఎన్నాళ్ళు వైద్యం చేయాలో దాన్నిబట్టేగా నేను నిర్ణయించుకునేది."

- పద్మశ్రీ [మాణిక్యారం]

బైటికొచ్చిన ఊకోక, సంటిది ఎగపోసుకుంట ఏడ్తాంటె గదుమబట్టుకొని బతిలాడుకుంట లచ్చవ్వ-

"నీగ్గూడ ఉయ్యాల గడ్త, ఇంగూకోవే"

"ఆఁ.. కట్టవ్వాఁ... వ్వాఁ..."

"అవ్వతోడు. దేవున్తోడు. నీకుయ్యాల గడ్తబిడ్డ" సంజాయించుకుంటన్నది-

ఎంతజెప్పిన ఇనకుంట, సంటిది కూనిరాగం దీత్తనె ఉన్నది.

"బిడ్డ! ఎగుల్వారంగ గట్టకుంటె, నేన్వచ్చినట్టెపోయె" అంతమాట అర్థంగాకున్న కూనిరాగం ఆగింది గాని, సంటిదాని ఎక్కిళ్ళు ఆగలే. ఆ ఎక్కిళ్ళతోనె సంటిదింత, లచ్చవ్వింత దిని ఊరవతల, తీర్థబొయ్యే తొవ్వలున్న పాతమర్రి చెట్టుకిందికి జేరిండ్రు.

అప్పటికే అడికి, కాళ్ళుబోయిన కనుకడు, తల్కాయ భూమిల బాతుకున్న ఒంటి కన్నుమునలోడు, సిప్పిరి మునల్ది, కోతులాడిపిచ్చె గారడి కొంరెల్లి, ఇంక శాన మంది అడుకుంటోళ్ళాడికి జేరిండ్రు. ఆళ్ళంత చెట్టు కిందబండి ఏదో గుయ్యరగుయ్యర మాట్లాడుకుంటాండ్రు.

చెట్టు కిందికొచ్చినంక, మల్లేదో యాదికొచ్చినట్టుగ ఏడ్వందుకొన్నది సంటిది. ఏడ్సిని సంటిదాన్ని గుర్తుబట్టి

"ఏందె లస్మక్క! పిల్లేడ్తాంది. మాడ్సొక్కోమన్నో దొరికిందా లేదా? లేకుంటె నా గిన్నెలో ముద్దున్నది. తిని పియ్యి" దగ్గరకొచ్చుకుంటన్నడు కనుకడు.

"గదిగాదె కన్కన్న. గదొరింట్ల ఉయ్యల జూసి పొల్లొక్కటే ఏడ్పేత్తాంది. పొద్దుగాల గడ్తనన్న ఇంటలే."

"ఉయ్యల గవాల్నా కోడల! అవ్వ గట్టకబోతే, నేన్గట్టతియ్" సంటిదాన్ని భుజానేస్కొని, కుంటుకుంట కుంటుకుంట, చిమ్మటి చీకట్ల, అటీటు సల్లటి గాలొత్తాంటె తిర్గిండు కనుకడు. సంటిది పండంగనె, లచ్చవ్వకిచ్చి, తనోపక్కకు బోయి పన్నడు. సల్లటి గాలికి, చెట్టుకింద బన్నోల్లందరు గుర్రుగొడ్తాండ్రు. ఏర్లుదేలున్న చెట్టు మొదట్ల లచ్చవ్వ, సంటిది - కదలకుండ, మెదలకుండ పీన్గలెక్క బన్నరు.

*** *** ***

తెల్లారింది. అంత మబ్బు మబ్బుగున్నది. ఈదర గాలి బెడ్తాంది. అరెకురం ఎడెల్పున్న మర్రిచెట్టు, మునలితనం యాదిమర్సి, శివసత్తిలెక్క ఊగుతాంది. చెట్టు మొదట్ల, ఏర్ల నడుమ చేతులు ముడునుగ్గూకొని గజగజ వణ్కుతాంది సంటిది.

లచ్చవ్వ జర కిందికున్న మర్రికొమ్మకు పాత సిన్గుల చీరతోటి ఉయ్యాల గడ్తాంటె సాయం బట్టిండు కనుకడు.

ఉయ్యాల గట్టుడుగాంగనె, సలిగిలి మర్సి, కిచ్చర కిచ్చర నవ్వుకుంట ఉరికొచ్చింది సంటిది, లచ్చవ్వకాడికి. కనుకడు ఉయ్యాలను ఎడెల్పంటె, లచ్చవ్వ సంటిదాన్ని లేపి, ఉయ్యాల్ల గూకోబెట్టింది.

సంటిది గూకున్న ఉయ్యాల ఎవ్వలూవకున్న గాడ్పుకే ఊగుతాంది.

ఉయ్యాలూగుతాంటె సంటిది నవ్వుకుంట, తుళ్ళుకుంట, నోటికొచ్చినట్టు బొబ్బబెడ్తాంది. సంతోసంల ఇర్గమర్గ పొర్లుతాంది.

ఆ చెట్టు కిందున్నోళ్ళంత, సంటిదాని సంబరం జూసి కడుపుబ్బ నవ్వుతాండ్రు, సలి సంగతి మర్సిపోయి.

